తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
# ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-15- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 19 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు



- హాలీవుడ్‌కు హైదరాబాద్ వేదిక కావాలి
- బాలీవుడ్‌కు బదులుగా తెలుగు సినిమా ప్రాధాన్యం
- గద్దర్ చలనచిత్ర అవార్డుల వేడుక ఘనంగా
- నంది అవార్డుల అనవాయితీకి కొనసాగింపు 6లో..
- సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి
- 2047 విజన్‌లో సినిమా రంగానికి ప్రత్యేక అధ్యాయం
- రాష్ట్ర ఆర్థిక లక్ష్యంలో సినిమా రంగానికి స్థానం
- గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్ల మంజూరు
- గద్దర్ జయంతి అధికారిక వేడుకగా జరుపుతాం








# తొలిదెబ్బతోనే ఇరాన్‌కు భారీ నష్టం


## మరోసారి ప్రళయ భీకరంగా విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

- కీలక ఇరాన్ సైనికులు, స్థావరాలపై దాడులు
- ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం
- వందల కొద్ది డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ ప్రతీకారం
- ఐరన్‌డోమ్ వ్యవస్థ హడావిడి.. కొన్ని లక్ష్యాలపై దాడి
- ఇజ్రాయెల్‌లో మృతులు, గాయాలు..
- ఇస్ఫహాన్ అణుకేంద్రంపై దాడి
- ఇరాన్ ఆర్మీ చీఫ్‌గా అమీర్ హతామి నియామకం
- మిసైల్ ప్రోగ్రాం చీఫ్‌గా మజీద్ మౌసావీ
- యుద్ధాన్ని ఆపాలని ప్రపంచదేశాల పిలుపు
- శాంతి చర్చలకే మొగ్గు పెట్టాలని పోప్, గుటెరస్ సూచన

టెహ్రాన్

తొలిదెబ్బతోనే పలువురు ఇరాన్ సైనిక సారథులు, అణు స్థావరాలు, సైనిక స్థావరాలు, అణు శాస్త్రవేత్తలు, సైనిక ముఖ్యలను సమాధిచేసిన ఇజ్రాయెల్ శనివారం మరోసారి ప్రళయ భీకరంగా విరుచుకు పడింది.

మిగతా 6లో..



# నీట్ ర్యాంకుల్లో తెలంగాణ, ఏపీ విద్యార్థుల మెరుగు ప్రదర్శన

- తెలంగాణ టాపర్ కాకర్ల జీవన్ సాయికుమార్
- ఏపీ టాపర్ డి. కార్తీక్‌రామ్ కిరీటి
- ఉత్తీర్ణతలో అమ్మాయిల ఆధిక్యం
- గతేడాదితో పోలిస్తే తగ్గిన మార్కులు
- విదేశీయుల నుంచి కూడా అర్హత
- ర్యాంకుల్లో తక్కువ మార్కుల ప్రభావం లేదు
- తెలంగాణ విద్యార్థులకు మెరుగైన ర్యాంకులు
- వివిధ కేటగిరీల్లో రాష్ట్ర విద్యార్థుల రికార్డు
- తెలుగు మాధ్యమ విద్యార్థుల సంఖ్య తగ్గుదల



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జాతీయ వైద్య ప్రవేశ పరీక్ష.. నీట్ యూజీ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తా చాటారు. టాప్ 20లో ఇద్దరు, టాప్ 100లో 11 మంది (తెలంగాణ 5, ఏపీ 6) ర్యాంకులు సాధించారు. తొలి ర్యాంకును రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్, రెండో ర్యాంకును మధ్యప్రదేశ్ విద్యార్థి ఉత్కర్ష్ అవధియ దక్కించుకున్నారు. కృషాంగ్ జోషి (మహారాష్ట్ర), మృణాల్ కిశోర్ ఝూ (ఢిల్లీ) 3, 4 ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ఢిల్లీకి చెందిన అవికా అగర్వాల్ 5వ ర్యాంకు సాధించి.. అమ్మాయిల విభాగంలో టాపర్‌గా నిలిచింది. కాకర్ల జీవన్ సాయికుమార్ 18వ ర్యాంకు సాధించి తెలంగాణలో టాపర్‌గా నిలిచాడు. ఈ విద్యార్థి స్వస్థలం తణుకు కాగా.. హైదరాబాద్‌లో ఇంటర్ చదివి, ఇక్కడే నీట్ రాశాడు. మొత్తం 720 మార్కులకు గానూ 670 (99.99 పర్సంటైల్) సాధించాడు.

మిగతా 2లో..

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

- ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలి
- కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు.
- ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం
- ఎన్నికలు జరగకపోవడం వల్ల రూ. 1514 కోట్లు నిధులు నిలిచిపోయాయి.
- గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి.
- ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని
- భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ డిమాండ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని, ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలని కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదని భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం ఎన్నికలు జరగకపోవడం వల్ల రూ. 1514 కోట్లు నిధులు నిలిచిపోయాయి.

మిగతా 2లో..




# ఏపీ జల దోపిడికి బీజేపీ పూర్తి మద్దతు: హరీష్ రావు

- ఏపీ జల దోపిడిపై హరీష్ రావు ఆగ్రహం
- బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్
- తెలంగాణకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ
- పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ఏపీ
- కేంద్ర మంత్రులపై బీఆర్ఎస్ విమర్శలు
- అఖిలపక్ష సమావేశం నిర్వహించాలన్న డిమాండ్
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశం, తీర్మానం సూచన
- బీఆర్ఎస్ న్యాయ, ప్రజా పోరాటానికి సిద్ధం 2లో..



# బీసీ సీఎం కోసం సమయం ఆసన్నం..

## టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్

- తెలుగు రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రికి మార్గం సుగమం 2లో..
- కులాలు, పార్టీలకు అతీతంగా ఉద్యమానికి పిలుపు
- బిల్లుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి
- రాజ్యాధికారమే ఓబీసీల దీర్ఘకాలిక లక్ష్యం



# భారత వైమానిక దళ సత్తా చూపిన ఘన విజయోత్సవం

- దుండిగల్ ఏఎఫ్ఏలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ అట్టహాసంగా
- 254 కేడెట్లకు రాష్ట్రపతి కమిషన్ ప్రదానం
- 40 ఏళ్ల వైమానిక సేవలో ఏపీ సింగ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆపరేషన్ సిందూర్ భారత వైమానిక దళ సత్తాకు నిదర్శనంగా నిలుస్తుందని చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ (సీఏఎస్) ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. శత్రువును కచ్చితత్వంతో దెబ్బకొట్ట గలమని నిరూపించామని, భారత వాయుసేన సామర్థ్యాన్ని ఈ ఆపరేషన్‌లో ప్రదర్శించామని ఆయన పేర్కొన్నారు. భారత వైమానిక దళానికి చెందిన 254 మంది ఫ్లైయింగ్, గ్రౌండ్ డ్యూటీ విభాగాల ఫ్లైట్ కేడెట్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసు కున్న సందర్భంగా దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ) లో శనివారం ఘనంగా కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరిగింది.

మిగతా 5లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించండి

- వేతనాలు పెంచాలి
- ఖాళీగా ఉన్నఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయండి
- సీఎం రేవంత్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి సిబ్బంది. వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు భర్తి చేయాలని, పెండిరగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి గత నెల అన్ని కలెక్టర్ ఆఫీసుల మందు ఆందోళన నిర్వహించి ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నుండి నాలుగు నెలల మధ్యలో కూలీల బకాయిలు ఉన్నాయి. దరఖాస్తు పెట్టుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. జాబు కార్డులో కొత్తగా పేర్లు యాడ్ చేసుకోవడం అవకాశం లేదు . దీనివలన పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అనేకమంది పనికి దూరం అవుతున్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవు. పే స్లిప్పు ఇవ్వడం లేదు. తెలంగాణ ఏర్పడిన వాటి నుండి ప్రభుత్వం వైపు నుండి ఇవ్వలేదు. సమ్మర్ అలవెన్స్ అమలు కావడం లేదు. లోకల్ ట్రావెల్స్ అందమైన ఇవ్వడం లేదు. గ్రామపంచాయతీల నుండి మంచినీరు త్రాగడానికి అందించడం లేదు. అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేరు. సీనియర్ మేట్స్ మాత్రమే పనిని చేపిస్తున్న వారికి ప్రత్యేక గుర్తింపు కానీ ప్రభుత్వం అయిపోయింది ఆర్థిక సహకారంగా లేదు. ఖాళీగా ఉన్న ఫీల్ అసిస్టెంట్లు స్థానంలో సీనియర్ నాయకులతో భర్తీ చేయాలి. వాచర్ సీనియర్ మేట్లకు ప్రత్యేక పని దినాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని విస్తరింపజెసి 150 రోజులు పని దినాలు కల్పించాలి. రోజు కూలి రూ 400 అమలు చేయాలని కోరుతున్నాం.

ఉదయం పూట సాయంత్రం పూట రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయడం నెట్ సపోర్ట్ లేని దగ్గర సాధ్యం కావడం లేదు దీనివల్ల పనిచేసిన కూలీలు ఫోటోలు అప్లోడ్ గాక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే దీని రద్దు చేయాలని కోరుతున్నాం. ఆన్లైన్ ఆధార్ కార్డు ఆధారంగా చెల్లించే పేమెంట్ పేరుతో ఆధార్ కార్డు లేని వారికి పనిని చూపకుండా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. కొలతల పేరు మీద ప్రభుత్వ నిర్ణయించిన వేతనాన్ని పడకుండా చేస్తున్నారు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని కూలీలకు ఇవ్వాలని కోరుతున్నాం. గతంలో మాదిరి పోస్ట్ ఆఫీస్ ల ద్వారా గ్రామాలలో వేతనాలు చెల్లించే డైరెక్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రమాదాలు జరిగినప్పుడు పని ప్రదేశంలో మెడికల్ కిట్ తో పాటు ఏ ఆసుపత్రిలోనైనా ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం కల్పించాలి చనిపోయిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలని కోరుతున్నాం.

**డిమాండ్స్**

1. పెండిరగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి.
2. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలి పాత జాబ్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం కోసం వెబ్ సైట్ ను ఓపెన్ గా ఉంచాలి.
3. పట్టణ ప్రాంతాల కూలీలకు పని విస్తరింప చేయాలి.
4. పని దినాలు 200 రోజులకు రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలి.
5. మనిషికి ఒక జాబు కార్డు ఇవ్వాలి. పని దినాలు 200 రోజులకు పెంచాలి.
6. పే స్లిప్పు ఇవ్వాలి . గ్రామంలో వేతనాలు చెల్లించాలి. దూర ప్రాంతాల పనికి వెళ్లే వారికి లోకల్ ట్రావెల్ చార్జీలు ఇవ్వాలి.
7. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో సీనియర్ మెట్లను నియమించాలి.
8. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండిరగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి.
9. వాచర్సు సీనియర్ మేట్లకు అదనపు పని దినాలు కల్పించాలి.
10. కూలీలకు పనిముట్లు ఇవ్వాలి.
11. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి.
12. పని చూపని దగ్గర నిరుద్యోగ భృతిని చెల్లించాలి.
13. కొలతలతో నిమిత్తం లేకుండా వేతనాలు చెల్లించాలి.
14. చనిపోయిన కూలీలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి.

# నీట్ ర్యాంకుల్లో తెలంగాణ, ఏపీ విద్యార్థుల మెరుగు ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పాటు వందలోపు 37, 46, 48, 95 ర్యాంకులను రాష్ట్ర విద్యార్థులు సాధించారు. ఏపీ నుంచి జాతీయస్థాయిలో 19వ ర్యాంకు సాధించిన డి.కార్తీక్‌రామ్ కిరీటి.. ఆ రాష్ట్రంలో టాపర్‌గా నిలిచాడు. దీంతోపాటు 56, 59, 64, 70, 92 ర్యాంకులు ఏపీ విద్యార్థులకు దక్కాయి. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) శనివారం ఈ ఫలితాలను ప్రకటించింది.

**12.36 లక్షల మంది ఉత్తీర్ణత.. అందులో 7.2 లక్షల మంది అమ్మాయిలే**

ఈ ఏడాది 22.09 లక్షల మంది నీట్‌ యూజీ రాయగా, 12.36 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో అమ్మాయిలు 7.2 లక్షల మందికిపైగా ఉండగా, అబ్బాయిల సంఖ్య 5.14 లక్షల మేర ఉంది. తెలంగాణ నుంచి 70,259 మంది మే 4న ఈ పరీక్ష రాయగా.. 41,584 మంది (59.18 శాతం) అర్హత సాధించారు. 2024లో నీట్ పరీక్షకు హాజరైన వారి సంఖ్య 77,848 మంది కాగా 47,356 మంది అర్హత సాధించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పరీక్ష రాసిన వారి సంఖ్య, అర్హత పొందిన వారి శాతం కాస్త తగ్గడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ నుంచి 57,934 మంది నీట్ యూజీ పరీక్ష రాయగా.. 36,776 మంది (63.48 శాతం) అర్హత సాధించారు.

**తగ్గిన మార్కులు**

నీట్‌యూజీ పరీక్ష 720 మార్కులకు కాగా.. గతేడాది 17 మంది విద్యార్థులు నూరు శాతం మార్కులు సాధించారు. ఈసారి ఒక్కరు కూడా 720 మార్కులు సాధించలేదు. ఈసారి జనరల్‌లో 141 మార్కులను కటాఫ్‌గా నిర్ణయించారు. గత సంవత్సరం ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం నేపథ్యంలో.. ఈసారి అవకతవకలకు చోటు లేకుండా ఉండేందుకు అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల్లోనే పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. నీట్ రాష్ట్రస్థాయి ర్యాంకులను వచ్చే వారం విడుదల చేస్తామని కాళోజీ ఆరోగ్య వర్సిటీ వీసీ నందకుమార్‌రెడ్డి తెలిపారు.

అర్హత సాధించిన మొత్తం అభ్యర్థుల్లో 529 మంది విదేశీయులు, 405 మంది ప్రవాస భారతీయులు కాగా.. 606 మందికి ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డు ఉంది.

ర్యాంకులో తగ్గుదల ఉండదు!

గతేడాదితో పోలిస్తే ఈసారి మార్కులు తక్కువ వచ్చినా ర్యాంకులో తగ్గుదల ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ''గతేడాది అఖిల భారతస్థాయిలో 502 మార్కులకు 2 లక్షల ర్యాంకు వచ్చింది. జనరల్ కేటగిరీలో సీటు దక్కింది. ఈసారి 405 మార్కులు వచ్చిన వారికి అదే 2 లక్షల ర్యాంకు వచ్చే అవకాశం ఉంది. ఐదారు మార్కులు అటుఇటుగా వచ్చినా జనరల్ కేటగిరీలో ఈసారి సీటు దక్కే అవకాశం ఉంది'' అని శ్రీచైతన్య డీన్ శంకర్‌రావు విశ్లేషించారు.

తెలంగాణ విద్యార్థుల ర్యాంకులు మెరుగు

గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్ర విద్యార్థుల నీట్ ర్యాంకులు మెరుగయ్యాయి. 2024లో రాష్ట్రానికి వందలోపు ఒకే ఒక్క ర్యాంకు (77) రాగా... ఈసారి వందలోపు 5 ర్యాంకులను మన విద్యార్థులు సాధించారు.

బాలికల టాప్ 20 ర్యాంకర్లలో రాష్ట్రం నుంచి ఇద్దరమ్మాయిలు ఉన్నారు. 95వ ర్యాంకర్ బిదిష మజీ, 108వ ర్యాంకర్ బ్రాహ్మణి రెండ్ల ఈ ఘనత సాధించారు.

మంగారి వరుణ్ (46వ ర్యాంకు) ఓబీసీ కేటగిరీలో జాతీయస్థాయిలో పదో స్థానంలో నిలిచాడు.

రెడ్డిమల్ల శ్రీశాంత్ (147వ ర్యాంకు) ఎస్సీ కేటగిరీలో 3వ స్థానంలో నిలిచాడు.

ఎస్టీ విభాగంలో పూజారి హాసిని (377వ ర్యాంకు) 3వ స్థానం, బానోత్ ధీరజ్‌కుమార్ (1178 ర్యాంకు) 8వ స్థానంలో నిలిచారు.

గతేడాది 1683 మంది నీట్‌ను తెలుగు మాధ్యమంలో రాయగా.. ఈసారి 907 మంది మాత్రమే తెలుగులో రాశారు.

# ఏపీ జల దోపిడికి బీజేపీ పూర్తి మద్దతు: హరీష్ రావు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆంధ్రప్రదేశ్ జల దోపిడికి పాల్పడుతోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఎపి నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ బిజెపి నేతలు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్ లో బనకచర్ల ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎపి జల దోపిడికి బిజెపికి పూర్తి మద్దతు



తెలుపుతుందన్నారు. న్యాయబద్ధంగా రెండు రాష్ట్రాలకు కేంద్రం నీళ్లు పంచాలని.. కానీ ఎపికి బిజెపి మద్దతు తెలుపుతుందని చెప్పారు.పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే నియంత్రించాల్సిన కేంద్రం.. నిధులిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తుందని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, బండి సంజయ్.. ప్రధాన మంత్రితో మాట్లాడి ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎపి జల దోపిడిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని.. లేకపోతే, బిఆర్ఎస్ ప్రజా పోరాటానికి, న్యాయ పోరాటానికి శ్రీకారం చుడుతుందని హరీష్ రావు అన్నారు.

# బీసీ సీఎం కోసం సమయం ఆసన్నం..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో బీసీలు ముఖ్యమంత్రి కావడానికి సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'బీసీలకు సీఎం పదవి వచ్చే రోజులు ముందున్నాయి. వస్తాయి కూడా. ఆ సమయం దగ్గరైంది. బీసీలందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం వస్తుంది. ఈ పదవి కోసం ఏళ్లు గడిచాయి. 80ఏళ్లుగా అడుగుతున్నాం. దక్షిణాదిలో చాలా రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులయ్యారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు అయ్యారు. కానీ మన తెలుగు రాష్ట్రాల్లోనే కాలేదు. ఈ అవకాశం భవిష్యత్తులో వస్తుంది. వచ్చే అవకాశాలు గట్టిగా ఉన్నాయి. ఇవాళో, రేపో, మాపో అని చెప్పలేను కానీ భవిష్యత్తులో అవకాశం వస్తుందని గట్టి చెప్తున్నాను. ఆ ఆకాంక్ష, కోరిక మన వర్గాల్లో ఎక్కువగా ఉంది' అని అన్నారు. శనివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మహేశ్ గౌడ్ ప్రసంగించారు. రాజకీయంగా మనకు కావాల్సింది ఆ పదవులు ఈ పదవులు కాదని, రాష్ట్రంలో ముఖ్యమైన పదవి రావాలని అన్నారు.

**ఈటల లీడ్ చేస్తే కేంద్రాన్ని అడుగుదాం..**

బీసీలంతా కులాలు పక్కనపెట్టి, రాజకీయ పార్టీలకు అతీతంగా హక్కుల కోసం ఉద్యమించాలని మహేశ్ గౌడ్ కోరారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జరిగిన కుల గణన సర్వే శాస్త్రీయంగా ఉందన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో రెండు బిల్లులను ఆమోదించామన్నారు. 'ఎంపీ ఈటల రాజేందర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. మీ ప్రభుత్వం కేంద్రంలో ఉంది. మీరు లీడ్ చేస్తే మీ నాయకత్వంలో మేమంతా ఢిల్లీకి రావడానికి సిద్ధంగా ఉన్నాం. అందరం కలిసి ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి ప్రయత్నం చేద్దాం. కేంద్రంపై ఒత్తిడి తెద్దాం. కేంద్ర మంత్రిగా మన రాష్ట్రం నుంచి బండి సంజయ్ ఉన్నారు. అందరం కలిసి వెళ్దాం. మా ముఖ్యమంత్రిని తీసుకొస్తాను.. ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకోండి. అక్కడ విజయం సాధిస్తే అందరికీ ఆ వాటా పొందేందుకు అవకాశం మెండుగా ఉంటుంది' అని అన్నారు.

**రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలి**

ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని మధ్యప్రదేశ్ ప్రజారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి పి.నరహరి, హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ రచించారు. కార్యక్రమంలో పి.నరహరి మాట్లాడుతూ.. రాజ్యాధికారమే ఓబీసీల అంతిమ లక్ష్యం కావాలని, ఆ దిశగా ఓబీసీలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. దేశమంతటా ప్రస్తుతం బీసీల గురించే చర్చ జరుగుతోందని, తెలంగాణలోనూ బీసీల గురించి యువత, మేధావులు ఆలోచిస్తున్నారని చెప్పారు. దేశంలోని 80 కోట్ల ఓబీసీల ఆశయాలు, ఆశలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది.గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనిభువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేసారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం. అవి అసెంబ్లీ అయినా కావొచ్చు, పార్లమెంట్ అయినా కావొచ్చు, స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలైనా కావొచ్చు. ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలని అన్నారు.కాని..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా, ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత లేదు. రాష్ట్రంలో 12,769 మంది సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,717 మంది ఎంపీటీసీల పదవీకాలం 2024 మే నెలలో ముగిసింది. ఇప్పటికీ ఈ స్థానాల్లో ఎన్నికలు జరగలేదు.538 మంది జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయ్యి సంవత్సరం దాటిపోయింది.రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలలో 128 మున్సిపాలిటీల పదవీకాలం పూర్తై ఆరు నెలలు గడిచింది. అయినా ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు.ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు అనేవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243A, 243U, 243ZA పరిధిలో ఉన్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ అధీనంలో ఉంటుంది.కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది.రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి లోకల్ బాడీలకు అభివృద్ధి నిధులు ప్రధానంగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా వస్తాయి.ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావలసిన రూ. 1514 కోట్లు నిధులు ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది.అంతేకాక, గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కూడా ఎన్నికల నిర్వహణ లేకపోవడం వల్ల విడుదల కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది.ఎన్నికల్లో రిజర్వేషన్ నిష్పత్తి నిర్ణయించే అధికారం కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆ ప్రక్రియను అమలు చేస్తుంది.రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉండాలన్నదానిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కానీ ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వడంలో విఫలమవుతోంది.అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ గొప్పగా మాటలు చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.కానీ ఆ హామీలు ఎటూ తీరకపోవడం, ఎన్నికలు జరగకపోవడం వల్ల అభివృద్ధి నిధులు నిలిచిపోవడం..



ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను చూపిస్తున్నాయి.అందువల్ల తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి, రాష్ట్రం నష్టపోకుండా చూడాలి.ఆర్టికల్ 243 (U), 243 (Z), 243 (A) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హక్కు, బాధ్యత. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి పాత్ర లేదు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తే, రాష్ట్రంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల ఆ నిధులు పూర్తిగా వినియోగం కావడం లేదు.రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎంత ఉండాలో నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే. అయితే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలన్నది ఇంకా అమలు రూపం దాల్చలేదు.బీసీలకు రిజర్వేషన్ పెంచాలంటే 'ట్రిపుల్ టెస్ట్' ప్రకారం — (1) కులగణన, (2) బీసీ కమిషన్, (3) డెడికేటెడ్ కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలు చేసి, పబ్లిక్‌కు వివరాలు మాత్రం వెల్లడించలేదు.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టాలని చూడటం తప్పుదారి పట్టించే చర్య అని అన్నారు.. ఇప్పటికైనా రాష్ట్రంలో బీసీ కులాల గణాంకాలను ప్రచురించాలని, రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది.ఈ పరిస్థితుల్లో, ప్రతి రోజూ ఒక మంత్రి "ఇప్పుడు జరుగుతాయి", "తొందర్లో ఉంటాయి", "సంక్రాంతికి జరుగుతాయి" వంటి ప్రకటనలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి రోజులు రాబోతున్నాయి, తెలంగాణ ప్రజలకు శుభవార్త రాబోతోంది అంటూ చెవిలో పూలు పెడుతున్నారు. కానీ వాస్తవంగా ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం లేదనే సంగతి స్పష్టమవుతోంది.అసలు సామాజిక న్యాయం గురించి మాట్లాడే రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉందా?రాహుల్ గాంధీ నిత్యం కులగణన గురించి మాట్లాడుతారు. కానీ అదే కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో 3 సంవత్సరాల క్రితమే కులగణన పూర్తయింది. ఇప్పటివరకు ఆ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు?కులగణన సరిగ్గా చేయలేకపోయాం, మళ్ళీ మొదలుపెడతాం అని చెబుతుండటమంటే.. మళ్ళీ ఎన్నికల సమయం వచ్చేంతవరకూ ప్రాసెస్‌ను లాగేస్తారా? ఇది ప్రజల్ని మోసం చేయడమే. గత 60 ఏళ్లలో దాదాపు 50 ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఒక్కసారి అయినా బీసీని ముఖ్యమంత్రిగా చేసిందా? అని నర్సయ్య గౌడ్ ప్రశ్నించారు.తెలంగాణలో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క బీసీని ఉపముఖ్యమంత్రిగా కూడా చేయలేకపోయింది.తెలంగాణలో కాంగ్రెస్ మంత్రివర్గంలో 14 మందిలో కేవలం ముగ్గురు మాత్రమే బీసీలు. అదే కేంద్ర మంత్రివర్గంలో 60% మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీలే.బిజెపి దేశంలో మొదటి సారి ఓ బీసీని ప్రధానిగా చేసింది. కానీ కాంగ్రెస్ చరిత్రలో అసలు సామాజిక న్యాయానికి చోటే లేదు. కాంగ్రెస్ పార్టీకి కులగణన ప్రక్రియ ఒక రాజకీయ ఆయుధంగా మారింది. హిందూ సమాజాన్ని చీల్చి, ఓట్ల కోసమే ఈ కులగణన నాటకం.రాహుల్ గాంధీ ఏదైనా మాట్లాడితే, అదే మాటలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిరోజూ పునరావృతం చేస్తున్నారు. కానీ అనుసరించాల్సిన చర్యలు మాత్రం కనిపించడం లేదు.ప్రతిరోజూ ప్రజలకు తీపి కబురు అన్న పేరుతో పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాల అమలు మాత్రం లేదు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 15,000 ఇస్తామని హామీ ఇచ్చింది. కాని ఇప్పటివరకు ఇచ్చింది తక్కువే.మూడు పంటల కాలానికి దాదాపు రూ. 33,750 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం రూ.3,000 కోట్లలోపే.రైతు కూలీలకు వాగ్దానం చేసిన రూ.12,000 కూడా ఇప్పటివరకు ఇవ్వలేదు.కౌలు రైతులపై చట్టం లేదు, సర్వే లేదు. సుమారు 3035 లక్షల మంది కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది.వారికి బోనస్ లేదా కనీస హక్కులు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు.వరదలు లేదా వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం స్పందించట్లేదు.ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే అంటూ మంత్రులే వ్యాఖ్యలు చేస్తుండటం దుర్మార్గం. ఇది ప్రజా ధులను పార్టీ వినియోగానికి మళ్ళించడమే.18 నెలల తర్వాత కూడా ప్రభుత్వం "శాంపుల్ గవర్నమెంట్" స్థాయిలో ఉంది. మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ, అధిష్టానానికి సంచులు పంపడంపైనే దృష్టి పెట్టారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వం నెరవేర్చిన హామీల విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వైట్ పేపర్ విడుదల చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి. అదేవిధంగా రాష్ట్రంలో కులాల సర్వే ఫలితాలను బహిర్గతం చేయాలని బుర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేసారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక






# రాజీయే రాజ మార్గం

- **సిసి నెం 09/2019 ఏడు సంవత్సరాల పోలీస్ కేసు పరిష్కారం.**
- **రాజీ చేయదగ్గ కేసులలో కోపతాపాలు మర్చిపోయి ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడమే ఉత్తమం.**
- **జాతీయ లోక్ అదాలత్ క్రమంలో భాగంగా ప్రసంగించిన న్యాయమూర్తి.**
- **ఎం. హేమలత,జూనియర్ సివిల్ జడ్జ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్.**

**మెదక్ బ్యూరో/ నర్సాపూర్ తెలంగాణ ముచ్చట్లు:**

జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి ఎం. హేమలత. జూనియర్ సివిల్ జడ్జ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారు మాట్లాడుతూ నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి సిసి నెంబర్:09/2019 పోలీస్ కేసును బాధితుడు తలారి విట్టల్, నిందితులు: కంచనపల్లి పోచయ్య, కంచన్పల్లి శ్రీకాంత్, కంచన్పల్లి పోచమ్మ, ఇరువురి మధ్య రాజీ కుదుర్చుకొని జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించబడిందని అన్నారు. అనంతరం జాతీయా లోక్ అద్దాలకును పురస్కరించుకొని న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు, నర్సాపూర్ కోర్టులో చాలా రోజులుగా కొనసాగుతున్న పోలీస్ కేసును జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తూ, బ్యాంకు పి.ఎల్.సి.ల ద్వారా వివిధ బ్యాంకులలో మొండి బకాయిలను కూడా పరిష్కరించడం జరిగింది ఉన్నారు. ఈ కార్యక్రమంలో: ఆర్.రాఘవేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్. పి.సుధాకర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ లింగం, లోక్ అదాలత్ న్యాయవాది, లీగల్ సర్వీస్ న్యాయవాది, కోర్టు న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.




## పిల్లలను తీర్చిదిద్దిన నిరుపేద తండ్రి విజయ గాథ!

- **పెద్ద పాప డాక్టర్, చిన్న పాప అమెరికాలో సాఫ్ట్వేర్.**
- **ఫాదర్స్ డే సందర్భంగా .**
- **విశ్వశాంతి లో సత్కారం.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం లో విశ్వశాంతి పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన బత్రా భవాని, తరుణిక అనే విద్యార్థుల తండ్రి నిరుపేద కుటుంబానికి చెందిన బత్రా శ్రీనివాస్ కు సెంటు భూమి లేదు, సొంత ఇల్లు లేదు. ఇద్దరు పిల్లలు స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 10వ తరగతి వరకు చదివారు. ఎంతో కష్టపడి, ఇష్టపడి చదివించడం ద్వారా పిల్లలను ప్రతిభావంతులుగా తయారు చేశాడు. ఫలితంగా ప్రస్తుతం మొదటి కుమార్తె భవాని హైదరాబాదులో మెడిసిన్ పూర్తి చేసి అక్కడే వైద్యురాలిగా పనిచేస్తుంది. చిన్న కూతురు తరుణిక అమెరికాలో ఏం ఎస్ సి పూర్తి చేసి ఇటీవల అక్కడే జాబులో స్థిరపడింది.

ఇంతకంటే ఇన్స్పిరేషన్ ఏమంటుంది?. "ఫాదర్స్ డే" ని పరిష్కరించుకొని శనివారం విశ్వశాంతి లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి ఈ సంవత్సరం జూన్ 15( ఆదివారం) ఫాదర్స్ డే సందర్భంగా శ్రీనివాసు ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా బత్రా శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను నిరుపేద అయినప్పటికీ టెన్త్,ఇంటర్, ఎంసెట్ ఫలితాలలో అగ్రశ్రేణి మార్కులు సాధించటం వలన మా పిల్లలకు టెన్త్ తర్వాత కోర్సులు చేయడానికి ఉచిత విద్య లభించింది. పెద్ద పాప భవాని హైదరాబాద్లో మెడిసిన్ పూర్తి చేసి అక్కడే డాక్టర్ గా పనిచేస్తుంది.

చిన్న పాప తరుణిక 93 శాతం మార్కులతో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. హైదరాబాదులో జాబ్ వచ్చినప్పటికీ అది వదిలేసి అమెరికాలో ఏం ఎస్ సి పూర్తి చేసి అక్కడే స్థిరపడింది. ఏం ఎస్ సి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.20 లక్షల సహాయం చేసింది.

**నాణ్యమైన చదువుతోనే విజయం.**

విద్య మీద పెట్టే పెట్టుబడిని ఖర్చుగా భావించకండి. ఇది భవిష్యత్ తరాల పెట్టుబడిగా భావించండి. తాము ఆర్థికంగా పేదలమంటూ కొందరు తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో వెనకడుగు వేస్తున్నారు. పదవ తరగతి వరకు నాణ్యమైన చదువు అందించగలిగితే ఆ తర్వాత కోర్సులు చేయడానికి ప్రభుత్వం స్కాలర్షిప్ అందజేసి ఆదుకుంటుంది. ప్రతిభ చూపితే ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా సహకరిస్తాయి.

విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ, తమ సంతానం ఉన్నతంగా ఎదగడానికి, వారిలో మంచి విలువలు నింపడానికి తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరం. మన ఎదుగుదలకు కారణమైన మన తల్లిదండ్రుల కృషిని, ప్రాముఖ్యతను గుర్తుచేసుకొని వారిని అభినందించడానికి, వారికి కృతజ్ఞతలు తెలపడానికి ప్రతి సంవత్సరం ఫాదర్స్ డే నిర్వహిస్తాం అని అన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకున్న కేసులకు శాశ్వత పరిష్కారం....

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్**
- **లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**
- **న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

లోక్ అదాలత్ లో కేసును ఇరుపక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని,

అంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్ కు అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు.

శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె. ఉమా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని, ఎటువంటి రుసుము, సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు.

లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు, డబ్బు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. మోటార్ వాహన ప్రమాద కేసులు, అక్క చెల్లెల్లు, అన్నదమ్ముల కేసులు, భార్య భర్తల మధ్య వివాద కేసులను లోక్ అదాలత్ ద్వారా సెటిల్మెంట్ చేసుకోవాలని అన్నారు. న్యాయ సేవా సంస్థ కోర్టు దగ్గర రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుందని, మన దగ్గర స్పెషల్ మీడియేషన్ సెంటర్, శిక్షణ పొందిన మీడియేటర్స్ కూడా ఉన్నారని, వారి సహకారంతో కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 500 సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసామని తెలిపారు. 62 మోటార్ వెహికల్ ప్రమాద కేసులలో రాజీ ద్వారా 2 కోట్ల 80 లక్షల పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు, భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

న్యాయవాదులు వ్యవస్థలో ఒక భాగమని, వారి సహకారంతో కక్షిదారులకు మంచి



తీర్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడే పవిత్ర బాధ్యత న్యాయవాదులకు ఉంటుందని అన్నారు. న్యాయవాద సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. లోక్ ఆదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అనవసరంగా ప్రైవేట్ సెటిల్మెంట్స్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వృద్ధ మహిళ గొడ్ల రత్తమ్మ తరపున న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ కేసు దాఖలు చేయగా సత్వర పరిష్కారం చేసి హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు ద్వారా 11 లక్షల 50 వేల రూపాయలకు అవార్డ్ అందజేశారు. భవాని, వీరభద్రం భార్య భర్తల వివాదానికి సంబంధించిన కేసు రాజీ ద్వారా పరిష్కరించడం జరిగింది.

అనంతరం పాత్రికేయులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కోర్టు పరిధి లోనే కాకుండా సత్తుపల్లి, మధిర కోర్టులలో కూడా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ సూచనలు, సలహా మేరకు జాతీయ లోక్ అదాలత్ జరుపుకుంటున్నామని అన్నారు. సివిల్ కేసుల పరిష్కారానికి వీటిని వినియోగించుకోవచ్చని అన్నారు. మనకు సమయం ఆదా అవుతుందని అన్నారు. రాజీ చేసుకోవాల్సిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులకు కూడా సెటిల్ చేయడం జరుగుతుందని అన్నారు.

లోక్ అదాలత్ వల్ల ప్రజలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని, వివాదాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రశాంత వాతావరణం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని, రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కర్రి ఉమాదేవి, దేవినేని రామప్రసాదరావు, వి. శీనయ్య, యం.అర్చన కుమారి, యం. కల్పన, టి.మురళి మోహన్, కే.వి. చంద్రశేఖర్ రావు, కాసరగడ్డ దీప, బెక్కమ్ రజని, ఏపూరి బిందు ప్రియ, వి.మాధవి, బి. నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ గద్దల దిలిప్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులు బండారుపల్లి గంగాధర్, పి. సంధ్య రాణి, కొత్తపల్లి రామారావు, స్వర్ణ రాంబాబు, మందడపు శీనివాసరావు, న్యాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎనుమాముల ఇందిరమ్మ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లోని ఎనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్1 (ముసలమ్మకుంట) ప్రాంతంలో మిషన్ భగీరథ ద్వారా పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరగడం లేదని స్థానిక పార్టీ నాయకులు గొలుసుల సంతోష్, బండ్ల సురేందర్, నర్సింగోజు నరేంద్ర చారి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువచ్చారు.

ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ ఏఈ, సిబ్బందుతో కలసి సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించారు. త్వరితగతిన నీటి సరఫరా మెరుగుపరిచే చర్యలు తీసుకుంటామని అధికారులు స్థానికులకు హామీ ఇచ్చారు.

ప్రజల వినతిని ప్రత్యక్షంగా తీసుకుని స్పందించిన ఎమ్మెల్యేకు మరియు చర్యలు చేపట్టిన అధికారులకు స్థానిక నాయకులు, నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖాకీ చొక్కాల పంపిణీ

- **ఆటో డ్రైవర్లకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పల చంద్రశేఖర్**
- **పాల్గొన్న ఐఎన్ టీయూసీ నేతలు, కాంగ్రెస్ శ్రేణులు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆటో డ్రైవర్లకు యూనిఫాం కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆర్థిక తోడ్పాటుతో ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. ఈ క్రమంలో నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పలువురు ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. పలు అడ్డాలకు సంబంధించి ఐఎన్ టీయూసీ నుంచి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు తరలిరాగా.. వారందరికీ ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్ లతో కలిసి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో ఇస్తున్న వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. కార్మికులు, కర్షకుల కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్



టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక




# రైతుల కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి......

- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి
- కలెక్టరేట్ లో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని నిర్వహించిన చైర్మన్ల

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రైతులకు మేలు చేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాల కారణంగా రైతులు అనేక నష్టాలు పాలవుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కలిసి తెలంగాణ రాష్ట్ర పరిధిలో చట్ట ప్రకారం రైతులను ఆదుకునేందుకు విత్తన చట్టం ముసాయిదా బిల్లు తయారు చేసిందని అన్నారు. విత్తన చట్ట ముసాయిదా బిల్లుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, ఎటువంటి అంశాలు చేరిస్తే రైతులకు మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

పత్తి, మిర్చి సాగు చేసే రైతులు చాలా కాలంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతులు లేబుల్ లేని విత్తనాల ప్యాకెట్లు, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. రైతులు అధికారులతో సమన్వయం చేసుకొని నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలని అన్నారు. రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతు తన విత్తనం ఉత్పత్తి చేసుకొని పంటలు పండించేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. గతంలో ములుగు జిల్లాలో నకిలీ మొక్కజొన్న విత్తనాల ద్వారా 4 వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే రైతులకు 4 కోట్ల రూపాయల పరిహారం సంబంధిత కంపెనీ ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది జరిగిన రైతు సంక్షేమ కమీషన్ కు ఫిర్యాదు అందిస్తే వారి తరఫున సంపూర్ణ పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు.

గతంలో పేదలు తిన్న ఆహారం నేడు ధనవంతులు తింటున్నారని తెలిపారు. వరి పంటతో పాటు పప్పు దినుసులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం 21 వేలు ఉన్న మిర్చి పంట ఈ సంవత్సరం 12 వేలకు పడిపోయిందని, దీని వల్ల రైతులు నష్టపోయారని తెలిపారు.

కార్యక్రమంలో న్యాయవాది సునీల్ మాట్లాడుతూ విత్తన చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. ఒప్పంద వ్యవసాయం పేరిట రకరకాల సాగు జరుగుతోందని అన్నారు. కొత్త చట్టంలో రైతుల కోణంలో ఎటువంటి నిబంధనలు ఉంటే బాగుండాలో సూచనలు అందించాలని అన్నారు. విత్తనాల ప్రకటనలపై రెగ్యులేషన్ ఉండాలని, విత్తన ఉత్పత్తి రైతుల హక్కుల గురించి కూడా చట్టంలో పొందుపర్చాలని అన్నారు.

నాణ్యత లోపాల వల్ల రైతుకు నష్టం కలిగితే పరిహారం పొందే విధానం ఉండాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతు వినియోగదారుడు అవుతారని నష్టపోతే, వినియోగదారుల ఫోరం వెళ్ళవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. రైతుకు కలిగిన మానసిక శోభకు కూడా పరిహారం కోరవచ్చని అన్నారు. రఘునాధపాలెం గ్రామానికి చెందిన రైతు రఘురాం మాట్లాడుతూ ప్రైవేట్ కంపెనీలు తీసుకుని వచ్చే విత్తనాల జెనెటిక్స్ పరిశీలించాలని అన్నారు. నష్ట పరిహారం పరిస్థితి రాకుండా చూడాలని, విత్తనాలను పరిశీలించి ధృవీకరణ చేసినవి మాత్రమే రైతులకు అమ్మేలా చూడాలని అన్నారు. విత్తనాల ప్యాకేట్ పై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి స్కాన్ చేస్తే ఎక్కడ పరీక్షించి సర్టిపై చేశారు వివరాలు వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

వైరా ప్రాంతానికి చెందిన రైతు బి. రాంబాబు మాట్లాడుతూ విత్తనాలు ఉత్పత్తి చేసే రైతులకు సంబంధిత కంపెనీలు సరిగ్గా చెల్లింపులు చేయడం లేదని, దీనిపట్ల కూడా విత్తన చట్టంలో పరిష్కారం చూపాలని అన్నారు. కంపెనీలు కొంతమంది ఏజెంట్లకు డబ్బులు పంపితే రైతులకు పంచకుండా ఉంటున్నారని, విత్తనాల కంపెనీ నుంచి నేరుగా రైతులకు చెల్లింపులు వచ్చేలా చూడాలని అన్నారు. మంచుకొండ ప్రాంతానికి చెందిన రైతు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని విత్తనాల కంపెనీలకు ఆర్ అండ్ డీ సెంటర్ లు ఎక్కడ ఉన్నాయో ఆన్ లైన్ లో వివరాలు అందించాలని, సంబంధిత కంపెనీ విత్తనాలు సరిగ్గా పనిచేయని పక్షంలో కంపెనీ యజమాని, డిస్ట్రిబ్యూటర్, శాస్త్రవేత్తలపై కేసులు నమోదు చేసేలా చట్టం తయారు చేయాలని అన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీలు వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు అందిస్తే పారదర్శకంగా ఉంటుందని అన్నారు. విత్తనాల ఉత్పత్తి కోసం రైతుల దగ్గరికి వస్తున్న మధ్య వర్తుల గుర్తింపు కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట ను కూడా విత్తన చట్టం పరిధిలోకి తీసుకు రావాలని అన్నారు.

కొణిజెర్ల మండల వ్యవసాయ అధికారి నాగార్జున మాట్లాడుతూ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చట్టంలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒప్పందం లేకుండా మొక్కజొన్న పంట వేయవద్దని ప్రచారం చేసినప్పటికీ కొంత మంది రైతులు నమ్మి పంట సాగు చేశారని అన్నారు. కంపెనీ ఏజెంట్లకు ఎటువంటి అర్హత ఉండటం లేదని, దీనిని మార్చాలని అన్నారు. అనంతరం పలు రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం విత్తనాల విక్రయాల కోసం ప్రత్యేకంగా సాఫ్ట్ వేర్ తయారు చేసి విత్తనాల ప్యాకేట్ సంబంధించి సర్టిఫికెట్ రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. విత్తనాల డిస్టిబ్యూటర్ లు నిబంధనలు పూర్తి స్థాయిలో పాటించేలా కఠిన పర్యవేక్షణ తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం డీలర్ల అసోసియేషన్ ప్రతినిధి మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్ ఉన్న కంపెనీల నుంచి విత్తనాలు తెచ్చి డీలర్లు అమ్ముకుంటున్నారని, అవి సరిగ్గా పనిచేయని పక్షంలో డీలర్ల పాత్ర ఏం ఉంటుందని, లైసెన్సింగ్ విధానం సరిగ్గా లేదని అన్నారు. కంపెనీ నుంచి కాకుండా బయట నుంచి ఎక్కడైనా విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అమ్మితే అప్పుడు డీలర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బీన, ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యవసాయ అధికారి వి. బాబు రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ సమ్మిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**వేలేరు, తెలంగాణ ముచ్చట్లు:**

వేలేరు మండలంలోని గుండ్లసాగరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి తండ్రి కేశిరెడ్డి కేశవరెడ్డి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో శనివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య గుండ్లసాగరం గ్రామానికి చేరుకుని సమ్మిరెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా కేశవరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్,కర్ర సోమిరెడ్డి,గోవిందు సురేష్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## అల్వాల గ్రామంలో రైతులకు సబ్సిడీ పైపులు పంపిణీ

- ఎమ్మెల్యే సహకారంతో 22 మంది రైతులకు లబ్ధి,ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలంలోని అల్వాల గ్రామంలో శనివారం రైతులకు వ్యవసాయ పైపులు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి సహకారంతో,గ్రామ కాంగ్రెస్ నాయకుడు జి .సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రైతులకు సబ్సిడీ ధర రూ. 7,485/ కింద 25 సుధాకర్ పైపులు మరియు 5 నల్లాలు అందజేయడం జరిగింది. ఇది రైతుల కోసం తీసుకొచ్చిన ఒక విశేష సంక్షేమ కార్యక్రమంగా నిలిచింది. గ్రామ రైతులు ఎంతో ఉత్సాహంగా స్పందించి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.

ఈ పథకం ద్వారా మొత్తం 22 మంది రైతులు లబ్ధి పొందారు.వారి పేర్లు ఈ విధంగా ఉన్నాయి.హెచ్. బాలయ్య, ఎల్. లక్ష్మికాంత్ రెడ్డి, యం. కురుమూర్తి, లోకన్న, రాములు సోమన్న, జి. శేఖర్ రెడ్డి, గౌనికడి కృష్ణమ్మ, టంకరి దశరథ, ఎల్. భాస్కర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, యశోద, చిన్న వెంకటన్న, కే. నాగేశ్వర్ రెడ్డి, స్వప్న, ఎన్. లక్ష్మి, ఎన్. కురుమూర్తి, భీమన్న, శివ కుమార్ రెడ్డి, నిర్మల, తిరుపతయ్య, రిత్విక్ సేన రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ..గత ప్రభుత్వం చేయలేని పనిని ఈ ప్రభుత్వం చేస్తోంది. మేఘ రెడ్డి నాయకత్వంలో మాకు ఎప్పటికప్పుడు మద్దతు అందుతోంది, అని హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే మేఘ రెడ్డి నిరంతర కృషిని ప్రశంసిస్తూ, తమ తరపున గాఢ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ రెడ్డి, బొందాల కురుమూర్తి యాదవ్,జి.చంద్ర రెడ్డి,యం.చంద్ర రెడ్డి , చిన్న గౌని చంద్ర శేఖర్ రెడ్డి ,గోవర్ధన్,నందిపేట రాములు యాదవ్,కె.బలరెడ్డి ,జి. బాలకృష్ణ, నక్క సురేష్,లక్ష్మికాంత్ రెడ్డి తదితర గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ..రైతులకు కానీ, గ్రామస్థులకు కానీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు, సబ్సిడీలు అర్హులకు నేరుగా అందేలా నేను కృషి చేస్తానని గ్రామంలో ఇంకా ఎవరికైనా సబ్సిడీ పైపులు అవసరమైతే వెంటనే నన్ను సంప్రదించండి అని కోరారు.



## మొలుగూరి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని

**దేవరుప్పుల,తెలంగాణ ముచ్చట్లు:**

కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొలుగూరి రమేష్ గత వారం అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం ఆయన నివాసానికి వెళ్లిన పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, రమేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా నేత కాసారపు ధర్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్, కాడబోయిన నాగరాజు, మహ్మద్ గులాం రసూల్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య, మండలగ్రామ స్థాయి నాయకులు బోనగిరి యాకస్వామి, తోటకూరి పాండు కృష్ణ, మహ్మద్ జాకీర్, ఓడపల్లి రవి, నారెడ్డి నర్సిరెడ్డి, మహ్మద్ షబ్బీర్, దుద్దుల సత్తయ్య, చింత నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

- ఎల్ఓసి మంజూరు చేసి నా కొడుకు ప్రాణాలు కాపాడారు

**నల్లబెల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ జిల్లా నల్లబెల్లికి చెందిన ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్ తన కుమారుడు మల్యాల సంతోష్‌కు ఆరోగ్య సమస్యల సమయంలో చికిత్స కోసం ప్రభుత్వం నుండి అందిన సహాయాన్ని గుర్తు చేసుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

తీవ్రమైన అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతున్న సంతోష్ పరిస్థితి విషమించడంతో, గ్రామస్తులు ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న సంతోష్‌కి రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ సహాయం వల్ల సంతోష్ ప్రాణాలు రక్షించబడ్డాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ సందర్భంగా మల్యాల దేవేందర్ మాట్లాడుతూ - "నా కుమారుడి ప్రాణాలు కాపాడటానికి సహాయం చేసిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల పట్ల జీవితాంతం కృతజ్ఞతలు కలిగి ఉంటాం. ప్రజలకు సేవ చేయడమే వీరి లక్ష్యమై ఉంది అనిపిస్తోంది" అన్నారు.





## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే యశస్విని

**దేవరుప్పుల,తెలంగాణ ముచ్చట్లు:**

దేవరుప్పుల మండలంలోని కొలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌడూరు గ్రామాల్లో సీఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన రూ.35 లక్షల విలువైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శనివారం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు, మంచి రహదారులు, పరిశుభ్రమైన వాతావరణం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు మెరుగుపడటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గుతాయని, ప్రత్యేకించి ఈ మూడు గ్రామాలకు తగిన వసతులు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రతి రూపాయి ప్రజల అవసరాలకే వినియోగించాలన్న ఉద్దేశంతో నిధులు కేటాయించామని, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పథంలో పాలకుర్తి నియోజకవర్గం ముందుకు సాగేందుకు ప్రజల సహకారం అవసరమని ఆమె అన్నారు.

# ఫార్ములా ఈ రేసుపై విచారణ కక్ష సాధింపులే

- -మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ కార్ రేసు విషయంపై జరుగుతున్న విచారణలు పూర్తిగా కక్ష సాధింపుతో నడిపిస్తున్న చర్యలేనని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే ఉద్దేశంతో విచారణల పేరుతో బీఆర్ఎస్ నేతలపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ‘‘ఫార్ములా ఈ ఈవెంట్ రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. అమర్ రాజా బ్యాటరీ సంస్థలాంటి పెద్ద పెట్టుబడిదారులు ఈవెంట్ అనంతరం తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వచ్చారు. కానీ ఇప్పుడు ఆ ప్రయోజనాలను తుంచేసేలా తప్పుడు కోణంలో విచారణలు సాగించడం దురదృష్టకరం’’ అని అన్నారు.

ఇటీవల ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించిన అందాల పోటీ వల్ల రాష్ట్రానికి ఏమి లాభమైందో ముఖ్యమంత్రి ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ ఈవెంట్ సందర్భంగా జరిగిన అసభ్య ఘటనలపై ఇంకా సమాధానం ఇవ్వలేదని, మహిళలపై అధికార పార్టీ నేతల ప్రవర్తనపై విచారణ జరగలేదని తెలిపారు.

‘‘బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్, కేటీఆర్ ఎవ్వరూ కూడా ఈ విధమైన దురుద్దేశిత రాజకీయాల ముందు తలవంచే వారు కాదు. ప్రజల పక్షాన నిలబడి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల అవసరాలపై దృష్టి పెట్టే వివేకం రావాలి,’’ అని రాజయ్య వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

గత మూడు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వ్యవహారాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. శనివారం మున్సిపాలిటీ దగ్గరికి వెళ్లి అక్కడ వార్డ్ వైస్ గా ఉన్న లిస్టులను పరిశీలించి చూడగా లబ్ధిదారుల కంటే ఎక్కువగా... కొందరి మాజీ ప్రజా ప్రతినిధులు, అలాగే రాబోవు ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులమని చెప్పుకుంటున్న వారూ వారి కుటుంబాల పేరు మీద వచ్చినట్టుగా తేలింది. కొందరి నాయకుల భార్యలకు, వారి తల్లి పేరు మీద, కొందరి కుమార్తెల పేరుమీద వచ్చినట్లుగా గుర్తించిన ఐక్యవేదిక .... నిరుపేదలకు ఇవ్వకుండా తెల్ల బట్టలు వేసుకుని వనపర్తిని ఏలుతున్న కొందరు ప్రజా ప్రతినిధుల కుటుంబాలకు ఇల్లు కేటాయించడం ప్రతి ఒక్కరూ ఖండించదగ్గ విషయమే. ఒక మాజీ చైర్మెన్ వార్డులో కోటీశ్వరునికి ఇల్లు వచ్చిన విషయం చూస్తే అందరూ ముక్కున వేలు వేసుకుంటారు.ఎమ్మెల్యే పైరవీ దారులకు పైసలు ఇవ్వద్దని చెప్తున్నారు స్వాగతిస్తున్నాం కానీ, ఇక్కడ పైరవిదారులే ఇల్లు రాసుకున్నారు అని తెలుస్తుంది. అలాగే పలు వార్డుల్లో ఇంకా గుడిసెలో ఉన్న ఇల్లు లేని, లబ్ధి పొందని పేదవారు, కార్మిక కర్షకులు చాలామంది ఉన్నారు వారికి ఈ ఇందిరమ్మ ఇల్లు కేటాయించండి. కలెక్టర్ వెంటనే స్పందించి వారిని గుర్తించి వెంటనే వారిని ఆ లిస్టు నుండి తొలగించ వలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. ఈ అవినీతికి ఆజ్యం పోసింది ఎవరో తెలుసుకొని వారిని కూడా శిక్షించాలని కోరుతున్నాం లేనియెడల త్వరలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడానికి అన్ని పార్టీలను సమయత్తం చేస్తామని ఐక్యవేదిక హెచ్చరిస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఎంపికలో ఉన్న వారికి ఓటు వేయాలా లేదా ప్రజలు నిర్ణయించుకోవాలి.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివ కుమార్, కృష్ణయ్య, నాగరాజు, రామస్వామి, కురుమూర్తి, రాఘవేందర్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు

- మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన
- సిఐటియు,ఎస్ డబ్ల్యూ ఎఫ్,ప్రజాసంఘాల నాయకులు
- ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు పిలుపు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:




ఆర్టీసీలో ఐక్య పోరాటాల సంఘం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని ఆర్టీసీ కార్మికులకు,ఉద్యోగులకు సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి,మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కల్యాణం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్. వి.రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన జరిగిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆర్టీసీ కార్మికోద్యమాల చరిత్రలో ఐక్య పోరాటాల సంఘంగా ఆర్టీసీ కార్మికులందరి అభిమానాన్ని చూరగొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలకు పోరాటాల గుమ్మం ఖమ్మం నగరం వేదిక కావడం సంతోషకరమన్నారు. మహాసభల జయప్రదం కోసం సహకరిస్తున్న ఆర్టీసీ ఉద్యోగ,కార్మికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.ఖమ్మంలో జరుగుతున్న మహాసభలలో ఆర్టీసీ లో జరుగుతున్న పరిణామాలు,కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చలు, భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన జరుగుతుందన్నారు.అందుకని మహాసభల జయప్రదం కోసం ఆర్టీసీ ఉద్యోగులతో పాటు,ఆర్టీసీకి అనుబంధంగా ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న మహాసభల జయప్రదం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని అభినందించారు. జయప్రదం కోసం సహకరిస్తున్న వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్,ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రం,ఖమ్మం డిపో అధ్యక్షులు గడ్డం వెంకటయ్య,ఖమ్మం రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,సిఐటియు నాయకులు మీరా,రీజనల్ సహాయ కార్యదర్శి వి.రమేష్,డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి, గుర్రం రామారావు, వి.సురేష్,రంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మడుపల్లి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

చింతకానీ మండలం చిన్నమండవ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కరరావు , కొప్పుల గోవిందరావు పంపిణీ చేశారు గ్రామానికి చెందిన మండే భవాని భర్త శ్రీనివాసరావు 28 వేల రూపాయలు , అలాగే తుపాకుల అగ్గి రాములు కుటుంబానికి ఐదు లక్షల రైతు బీమా చెక్కును పంపిణి చేశారు ....కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..




# ఆకాశమంత విషాదం..?

ఓ దైవమా..!
ఎక్కడున్నావు..? ఏం చేస్తున్నావు..?
టేకాఫ్ ఐనా కొద్ది సెకన్లలోనే
కుప్పకూలిన విమానంలో రగిలిన
మండే అగ్నిజ్వాలల్లో చిక్కుకుని
265 మంది ప్రయాణికులు
మాడిమసైపోయిన ఘోర దుర్ఘటనకు
ప్రపంచమంతా ఒక్కసారి
దిగ్భ్రాంతికిగురైంది శోక సంద్రమైంది

అదిగో ఆ విధి
ఈ నరమేధాన్ని చూసి నవ్వుతుంది
అదిగో ఆ మృత్యువు
ఈ ఘోరకలిని చూసి మురిసిపోతుంది

ఇది కేవలం ఒక దుర్ఘటన కాదు
ఇది వేల గుండెల్లో రేగిన వేదన రోదన
ఇది విమానం రెక్కలపై నిర్ధాక్షిణ్యంగా
విధి లిఖించిన మానవజాతి రక్త చరిత్ర...

అయ్యో ఓ దైవమా..!
ఏమిటీ ఘోరం..?
ఇది ఎవరు చేసిన నేరం..?
కూలింది విమానం కాదు
విషాద సముద్రంలో
వేలాది కుటుంబాలు
కంట పొంగింది కన్నీరు కాదు
వేలాది కుటుంబ సభ్యుల గర్భశోకం
మాడింది మానవ శరీరాలు కాదు
దైవమే ఉంటే ఇంతటి దారుణం జరిగేదా
అగ్గిలో పడి ఇంతమంది బుగ్గెపోయేవారా
అన్న మార్మిక ధార్మిక సనాతన ధర్మాలు...

అయ్యో ఓ దైవమా..!
ఏమిటి ఈ ఘోరం...
ఇది ఎవరు చేసిన నేరం..?
ఎన్ని కుటుంబాలలో
అలముకొందో కదా అంధకారం...
ముగిసింది 265 మంది శవాల యాత్ర
విధి లిఖించింది విమానయాన చరిత్రలో
గుండెల్ని పిండేసే ఒక విషాదకర రక్తచరిత్ర

అయ్యో ఓ దైవమా..!
ఊహకందని ఈ విమాన విపత్తు
మానవ తప్పిదమో..? విధి లిఖితమో..?
అర్థంకాకున్నది...ఊహకందకున్నది...
కానీ విశ్వాన్ని జయించానని విర్రవీగే
"ఈ మనిషికి ఈ విషాదకర
ఘోర విమాన ప్రమాదం...మానవజాతికి
నేర్పుతోంది ఒక గొప్ప గుణపాఠం..! అదే
"జీవితం నీటిబుడగని అదిపచ్చినిజమని"

(ఘోర విమాన ప్రమాదంలో మరణించిన
వారి ఆత్మశాంతి కోసం అక్షర నివాళి...)



రచన:
కవిరత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోవలయ్య
కూకట్లపల్లి ,
అత్తాపూర్, హైదరాబాద్



# భారత వైమానిక దళ సత్తా చూపిన ఘన విజయోత్సవం

(మొదటి పేజీ తరువాయి)



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న కేడెట్లకు రాష్ట్రపతి కమిషన్‌ను(అధికారిక బ్యాడ్జీలను) ప్రదానం చేశారు. వీరితోపాటు భారత నౌకాదళం నుంచి తొమ్మిది మంది అధికారులు, కోస్ట్‌గార్డ్స్ నుంచి ఏడుగురు, వియత్నాం నుంచి ఒకరు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన కేడెట్లకు పతకాలు అందజేశారు. అనంతరం ఏపీ సింగ్ కేడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ, యువ అధికారులు దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

దేశానికి ఏదైనా ముప్పు సంభవించినప్పుడు దానిని ఎదుర్కోవడానికి మొదటి వరుసలో భారత వాయుసేన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కాగా, తాను భారత వాయుసేనలో చేరి శుక్రవారంతో 40 ఏళ్లు పూర్తయినట్టు ఏపీ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. యువ అధికారులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిన ఎయిర్ ఫోర్స్ అకాడమీ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రైనింగ్ కమాండ్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ కమాండెంట్ ఎయిర్ మార్షల్ పీకే వోహ్రా ఇతర ఎయిర్‌ఫోర్స్ అధికారులు, కేడెట్ల కుటుంబ సభ్యులు ఇందులో పాల్గొన్నారు.





తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు



అంతర్జాతీయ సినీ పరిశ్రమ హాలీవుడ్‌కు హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ దిశగా సినీ పెద్దలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సినిమా అంటే ఒకప్పుడు బాలీవుడ్ అని అందరూ భావించేవారు.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. భారతీయ సినిమాల్లో తెలుగు సినిమా ముందు వరుసలో ఉందని చెప్పారు.

ఇకపై బాలీవుడ్‌కు హైదరాబాద్ వేదిక కానుందని పేర్కొన్నారు. శనివారం హైటెక్స్‌లో తెలంగాణ గద్దర్ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. 2014 నుంచి 2024 వరకు ఉత్తమ చలనచిత్రాలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

ఆ అనవాయితీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగింది. కొన్ని కారణాలవల్ల ఈ అవార్డుల పంపిణీ వాయిదా పడుతూ వచ్చింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక సినీ అవార్డుల ప్రదానంపై నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళ గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నాం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం

'భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ. తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికైంది. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది మీ అభివృద్ధి కోసమే. తెలుగు సినీ పరిశ్రమకు ఏం కావాలో నాకు చెప్పండి. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మరో 22 ఏళ్లు నేను క్రియాశీల రాజకీయాల్లో ఉంటా. నేను ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తా.

ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తాం. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం కేటాయిస్తాం. నేను ఇటీవల నీతి అయోగ్ సమావేశంలో ప్రధాని మోదీకి తెలంగాణ విజన్ గురించి వెల్లడించాను. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తాం. ఇప్పటివరకు నేను అనుకున్నవన్నీ సాధించాను.

ఇది కూడా సాధ్యమవుతుందని 100 శాతం నమ్మకం ఉంది. తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు నాలుగో తరం కొనసాగుతోంది. గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క.. ఆయనే మాకు ఒక స్ఫూర్తిం. ఆ స్ఫూర్తితోనే మేం పోరాటాలు చేశాం. తెలంగాణ అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నా' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు

గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గద్దర్ ఫౌండేషన్‌కు ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో గద్దర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.











## ఎవరెవరు ఏ విభాగంలో అవార్డు అందుకున్నారంటే..?



ఉత్తమ నటుడు: అల్లు అర్జున్
ఉత్తమ నటి: నివేదా థామస్ (35 చిన్న కథ కాదు)
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్
ప్రథమ ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
ద్వితీయ ఉత్తమ చిత్రం: పొట్టేల్
తృతీయ ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్
ఉత్తమ బాలల చిత్రం: 35 చిన్న కథ కాదు
ఉత్తమ ప్రజాదరణ చిత్రం: ఆయ్: మేం ఫ్రెండ్సండీ
ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ సిసిరోలియో (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్: ఊరు భైరవ కోన (నిజమే నే చెబుతున్నా)
ఉత్తమ నేపథ్య గాయని:శ్రేయా ఘోషల్: పుష్ప2 (సూసేకి అగ్గిరవ్వ మాదిరి..) (హాజరు కాలేదు)
ఉత్తమ కొరియోగ్రాఫర్: గణేష్ ఆచార్య (దేవర-ఆయుధపూజ)
ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ: చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్‌స్టర్)



ఉత్తమ హాస్యనటుడు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా2)
ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి)
ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్: అధ్నితిన్ జిహానీ చౌదరి (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్: నల్ల శ్రీను (రజాకార్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్: అర్చనా రావు, అజయ్‌కుమార్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ ఎడిటర్: నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గేయ రచయిత: చంద్రబోస్ (రాజు యాదవ్)
ఉత్తమ కథా రచయిత: శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
ఉత్తమ ఆడియోగ్రాఫర్: అరవింద్ మేనన్ (గామి)
ఉత్తమ చైల్డ్ ఆర్టిస్ట్: అరుణ్ దేవ్ (35: చిన్న కథ కాదు), హారిక (మెర్సీ కిల్లింగ్)
ఫీచర్ ఫిల్మ్ ఆన్ నేషనల్ ఇంటిగ్రేషన్ కమ్యూనల్ హార్మోనీ సోషల్ అప్లిఫ్ట్: కమిటీ కుర్రాళ్లు
ఉత్తమ చారిత్రక చిత్రం :రజాకార్



స్పెషల్ జ్యూరీ: దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్)
స్పెషల్ జ్యూరీ: అనన్య నాగళ్ల (పొట్టేల్)
స్పెషల్ జ్యూరీ: సుజిత్, సందీప్ (క)
స్పెషల్ జ్యూరీ: ప్రశాంత్‌రెడ్డి, రాజేశ్ (రాజు యాదవ్)
జ్యూరీ స్పెషల్ మెన్షన్ : ఫరియా అబ్దుల్లా (మత్తువదలరా)
ఉత్తమ తొలి చిత్రం: యదు వంశీ (కమిటీ కుర్రాళ్లు)
స్పెషల్ అవార్డ్స్
ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ అవార్డు: మణిరత్నం
బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణ చంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

ఈ సందర్భంగా జ్యూరీ కమిటీనీ సత్కరించారు. మురళీ మోహన్, జయసుధ తదితరులు పురస్కారాలు అందుకున్నారు. వేదికపై పలువురు ఇచ్చిన ప్రదర్శనలు ఆహూతులను మెప్పించాయి.

# తొలిదెబ్బతోనే ఇరాన్‌కు భారీ నష్టం

(మొదటి పేజీ తరువాయి)

శనివారంనాటి దాడిలో మరో ఇద్దరు ఇరాన్ కీలక అధికారులు ప్రాణాలుకోల్పోయారు. సైనిక జనరల్ స్టాఫ్‌లో డెప్యూటీ ఇంటెలిజెన్స్ అధికారి అయిన జనరల్ గోలామ్‌రెజా మెహ్రీబీ, ఆపరేషన్స్ విభాగ డెప్యూటీ జనరల్ మెహదీ రబ్బానీలు మరణించిన విషయాన్ని ఇరాన్ సైతం ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ నుంచి దూసుకొచ్చిన క్షిపణులు ఇరాన్‌లోని పలు జనావాసాలపై పడ్డాయి. అయితే ఎంతమంది చనిపోయారనే వివరాలు తెలియరాలేదు.

టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌పైనా క్షిపణులు పడ్డాయి. ఆగ్నేయ ఇరాన్ 'ఖుజెస్తాన్'ప్రావిన్సులోని అబదాన్ నగరంపై, మిలటరీ స్థావరం సమీపంలోని కెర్మాన్‌షా ప్రాంతంలోనూ ఇజ్రాయెల్ దాడులుచేసింది. ఇరాన్ గగనతల రక్షణవ్యవస్థలు ధ్వంసంకావడంతో ఇప్పుడు ఆ దేశ గగనతలం గాల్లో దీపంగా తయారైందని, ఇష్టమొచ్చినట్లు మేం దాడిచేయగలమని ఇజ్రాయెల్ రక్షణశా ఖ అధికార ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ ఎఫీడెఫ్రిన్ ప్రకటించారు. 70 ఫైటర్‌జెట్లతో శత్రు గగనతల రక్ష ణ వ్యవస్థను భస్మీపటలం చేశామని పేర్కొన్నారు.

రేడియో ధార్మికత సాధారణమే

సైన్యాధికారులను కోల్పోయి సైనికంగా, స్థావరాలను కోల్పోయి ఆయుధపరంగా, శాస్త్రవేత్తలను కోల్పోయి విజ్ఞానపరంగా ఎంతో నష్టాన్ని చవిచూసిన ఇరాన్ వెంటనే ప్రతికార దాడులకు దిగింది. శనివారం ఉదయం సైతం మరోసారి వందల కోద్దీ డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను ఇజ్రాయెల్‌రాజధాని టెల్ అవీవ్ సిటీమీదకు ఎక్కుపెట్టింది. ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్ క్షిపణ విధ్వంసక వ్యవస్థ సమర్థవంతంగా వాటిని గాల్లోనే పేల్చేసింది. దీంతో ఆకాశంలో భారీ విస్ఫోటనాలు, మెరుపులు చూసి, భారీ శబ్దాలు విని ఇజ్రాయెల్‌వాసులు భయకంపితులయ్యారు. అయితే భారీఎత్తున ఒకేసారి క్షిపణులు దూసుకురావడంతో కొన్ని ఐరన్‌డోమ్ వ్యవస్థను దాటుకొని మరీ లక్ష్యాలను ఢీకొట్టాయి.

దీంతో రిషాన్ లీజియన్ నగరంలో ఇద్దరు, టెల్‌అవీవ్‌లోని రమాత్ గాన్ ప్రాంతంలో ఒక మహిళ చనిపోయారు. డజన్ల మంది గాయపడ్డారు. సంబంధిత వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాడులనేపథ్యంలో టెల్ అవీవ్ సమీప బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఇజ్రాయెల్ మూసేసింది. మృతసముద్రతీర ప్రాంతంలో చాలా డ్రోన్లను కూల్చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ అణుకేంద్రంపై శుక్రవారం పలుమార్లు దాడులుజరిగాయని, రేడియోధార్మికత స్థాయిలు సాధారణ స్థాయిలోనే ఉన్నాయని అంతర్జాతీయ అణుఇంధన ఏజెన్సీ శనివారం 'ఎక్స్'లో ఒక పోస్ట్‌చేసింది.




ఇరాన్ ఆర్మీ చీఫ్‌గా అమీర్ హతామి

ఇరాన్ నూతన ఆర్మీ చీఫ్‌గా అమీర్ హతామి నియమితులయ్యారు. ఇరాన్ సుప్రీం కమాండర్ అయతొల్లా అలీ ఖమేనీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇకపై హతామి ఇరాన్ సైన్యానికి చీఫ్ కమాండర్‌గా వ్యవహరిస్తారు. హతామి 2013 నుంచి 2021 వరకు ఇరాన్ రక్షణ మంత్రిగా పనిచేశారు. ఇరాన్ సైనిక వ్యవస్థతో బలమైన సంబంధాలున్న హతామికి మూడు దశాబ్దాలకు పైగా వ్యూహాత్మక, కార్యాచరణ అనుభవం ఉంది. మరోవైపు బాలిస్టిక్ మిసైల్ ప్రోగ్రాం నూతన చీఫ్‌గా జనరల్ మజీద్ మౌసావితో ఖమేనీ శనివారం భర్తీచేశారు. ప్రస్తుత చీఫ్ అమీర్ అలీ హజిజాదే శుక్రవారంనాటి దాడుల్లో చనిపోవడం తెల్సిందే.

యుద్ధాన్ని ఆపాలన్న ప్రపంచదేశాలు

ఇప్పటికే హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియాలో అస్థిరత రాజ్యమేలుతుండగా కొత్తగా ఇరాన్‌తోనూ ఇజ్రాయెల్ సమరానికి సై అనడాన్ని ప్రపంచదేశాలు తప్పుబట్టాయి. ఉద్రిక్త పరిస్థితులను తగ్గించుకోవాలని కోరాయి. శాంతిస్థాపన దిశగా చర్చలు జరపాలని శనివారం వాటికన్ సిటీలో సెయింట్ పీటర్స్ బాసిలికాలో నూతన పోప్ లియో-14 సందేశం ఇచ్చారు. ఇతర ఉనికి మరొకరు ప్రశ్నించకూడదని, బెదిరించకూడదని అన్నారు. ''ఇరాన్ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ బాంబులేస్తే, టెల్‌అవీవ్‌పై ఇరాన్ క్షిపణులను పడేసింది. పెరిగిన ఉద్రిక్తతలను చాలించండి. ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన సమయమిది. శాంతి, దౌత్యమార్గాల్లో నడవండి''అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ శనివారం పిలుపునిచ్చారు.





# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..!




పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ ఐ ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ బీ1, బీ2, బీ3, బీ5, బీ6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్‌తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# చీటికి మాటికి జుట్టు రాలుతుందా?



మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ బీ5 అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ఆముదం నూనె రాయడం ఇష్టం లేకపోతే, నాలుగు టేబుల్ స్పూన్ల నువ్వుల నూనె తీసుకొని, కొన్ని కరివేపాకు రెబ్బలు అందులో వేసి వేడి చేయాలి. చల్లబడిన తర్వాత ఈ నూనెను తలకు పట్టించాలి. అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.

# ఆకులు ఆరోగ్యానికి మస్తు మేలు చేస్తాయి..!




మన వంటగదిలో కనిపించే కరివేపాకు వంటకాలకు సువాసనను, ప్రత్యేకమైన రుచిని అందించడమే కాకుండా.. ఆరోగ్యానికి అద్భుతంగా ఉపయోగపడే ఔషధగుణాలు కలిగి ఉంది. ఈ కరివేపాకులు కేవలం రుచికోసం మాత్రమే కాదు.. శరీరానికి అవసరమైన శక్తిని అందించే సహజ ఆయుర్వేద మూలికగా పరిగణించబడుతుంది. కరివేపాకులో విటమిన్ A, విటమిన్ జ, ఐరన్, కాల్షియం వంటి చాలా రకాల పోషకాలు ఉంటాయి. ఇవి మన ఒంట్లో రోగాలను తట్టుకునే శక్తిని పెంచుతాయి. ముఖ్యంగా విటమిన్ జ ఒంట్లో చెడు పదార్థాల ప్రభావాన్ని తగ్గించి.. మన రక్షణ వ్యవస్థను బలంగా చేస్తుంది. విటమిన్ A కళ్ళ చూపును బాగా మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడంలో కరివేపాకు చాలా బాగా పని చేస్తుంది. దీనిలో ఉండే షుగర్ తగ్గించే గుణాలు రక్తంలో గ్లూకోజ్ ను అదుపులో ఉంచుతాయి. అందుకే షుగర్ ఉన్నవాళ్ళు రోజూ కొద్దిగా కరివేపాకు తింటే మంచి ఫలితం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సరిగ్గా పని చేసేలా కూడా చూస్తుంది. జుట్టు సమస్యలకు కూడా కరివేపాకు మంచిది. జుట్టు తెల్లబడటం, వెంట్రుకలు ఊడిపోవడం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకు నూనెను జుట్టుకు రాసి తలస్నానం చేసే ముందు వాడితే తల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. జుట్టు మెరిసేలా, బలంగా ఉండటానికి ఇది సహాయపడుతుంది. చర్మ సమస్యలపైనా కరివేపాకు పనిచేస్తుంది. కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మొటిమలు, మచ్చలు తగ్గిపోయి చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది. అంతేకాకుండా ఇది చర్మంపై వచ్చే చిన్న చిన్న క్రిములను కూడా అదుపు చేస్తుంది. జీర్ణక్రియ సరిగా లేని వాళ్ళకు కరివేపాకుతో చేసిన ఆహారం చాలా మంచిది. ఇది జీర్ణవ్యవస్థను బాగా పని చేసేలా చేసి మనం తిన్న ఆహారం సరిగ్గా అరిగేలా చూస్తుంది. మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది. రోజూ కరివేపాకు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల కడుపు తేలికగా ఉంటుంది. అయితే ఏ పదార్థాన్ని అయినా అతిగా తినకూడదు. అదే విధంగా కరివేపాకును కూడా కొద్దిగా తీసుకోవాలి. ఒకేరోజు ఎక్కువగా తింటే కొన్నిసార్లు కడుపునొప్పి లేదా మలబద్ధకం వంటి సమస్యలు రావచ్చు. అందుకే సరిపడా సరైన పద్ధతిలో తీసుకోవడం మంచిది. రోజూ వంటలో కరివేపాకును వాడితే.. మన శరీరానికి ఒక సహజమైన రక్షణ దొరుకుతుంది. ఇది మన ఆరోగ్యాన్ని బలంగా ఉంచడానికి సహాయపడుతుంది.



# భార్యకు ఇలా అండగా ఉండండి..! మీ బంధాన్ని బలపరుస్తాయి..!


బిడ్డ పుట్టిన తర్వాత భార్యాభర్తల జీవితంలో పెద్ద మార్పులు వస్తాయి. భార్య ఆరోగ్యం, నిద్ర, ఆహారం అన్నీ మారిపోతాయి. బిడ్డకు పాలు ఇవ్వడం, మేల్కొలుపులు, ఏడుపులు చూసుకోవడం వల్ల భార్య మానసికంగా చాలా ఒత్తిడికి లోనవుతుంది. ఆ సమయంలో భర్త ఆ బాధలను అర్థం చేసుకోకపోతే భార్యకు కోపం వచ్చేందుకు కారణం అవుతుంది. బిడ్డ పుట్టిన తర్వాత బాధ్యతలు పెరిగి జీవితం కొత్తదిగా మారుతుంది. ఈ మార్పులు సరిగ్గా పరిష్కరించుకోకపోతే వారిద్దరి మధ్య దూరం ఏర్పడే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు భర్తలు బిడ్డను చూసుకోవడంలో భాగస్వామ్యం తీసుకోకపోవడం వల్ల భార్య ఒత్తిడిలో పడుతుంది. భార్య రాత్రంతా మేల్కొని బిడ్డను చూసుకుంటున్నప్పుడు భర్త నువ్వు నిద్రపో, నేను చూసుకుంటాను అని చెప్పడం చాలా అవసరం. ఇది భార్యకు మద్దతుగా అనిపిస్తుంది. భార్య బాగా నిద్రపోతేనే కోపం తగ్గుతుంది. ఇలాంటి సహకారం వల్ల భార్యాభర్తల మధ్య ప్రేమ పెరుగుతుంది. దూరం తగ్గుతుంది. బిడ్డను చూసుకోవడంలో భర్త భార్య మధ్య వాదనలు జరగడం సహజం. ఎవరు ఏ పని చేయాలి అనేది చర్చకు వస్తుంది. కానీ వాదనలు పెరిగితే ఇద్దరి మధ్యలో దూరం ఏర్పడుతుంది. కాబట్టి బిడ్డ బాధ్యతలు పంచుకొని ఓపికతో మాట్లాడాలి. ఇంట్లో ఎవరైనా బిడ్డను చూసుకుంటున్నప్పుడు బయటకు కలిసి నడవడం, మాట్లాడడం మంచి ఆలోచన. ఇది మీ సంబంధాన్ని తాజాగా ఉంచుతుంది. బిడ్డ పుట్టిన తర్వాత చాలా మందికి సున్నితమైన అంశాలపై ఆసక్తి తగ్గిపోతుంది. అలసట కారణంగా శారీరక, మానసికంగా ఇష్టాలు తగ్గవచ్చు. అయితే ఎప్పటికప్పుడు ప్రేమకు, సాన్నిహిత్యానికి కొంత సమయం కేటాయించాలి. సంతోషంగా కూర్చుని మాట్లాడుకోవడం, చిన్న చిన్న రొమాంటిక్ క్షణాలు కలిగి ఉండడం వల్ల భార్యాభర్తలు మరింత దగ్గరగా ఉంటారు. ఇది బిడ్డ పుట్టిన తర్వాత సంబంధంలో దూరం తగ్గించడానికి సహాయం చేస్తుంది. భార్యాభర్తలు ఎప్పటికప్పుడు మనసులో ఉన్న భావాలు, కోరికలు, ఆందోళనలను స్పష్టం చేసుకోవాలి. ఈ మాటలు చెప్పేందుకు పెద్ద క్లాసులు, పాఠాలు అవసరం లేదు. సాధారణ సంభాషణలు సరిపోతాయి. ఆర్థిక పరిస్థితులు, నిద్రలేమి, పని భారాలు అన్నీ తెరవెనుక మాట్లాడితే సమస్యలు సులభంగా పరిష్కరించుకోవచ్చు. బిడ్డ పుట్టిన తర్వాత వచ్చిన మార్పులను ఒకరితో ఒకరు వివరంగా చెప్పుకుంటే అందరూ సంతోషంగా ఉంటారు. బిడ్డ పుట్టిన తర్వాత జీవితంలో పెద్ద మార్పులు వస్తాయి. ఈ మార్పుల వల్ల కొన్నిసార్లు ఒత్తిడి, కోపం వచ్చి ఇద్దరి మధ్య దూరం ఏర్పడుతుంది. అయితే భార్యాభర్తలు ఒకరికొకరు సహాయం చేస్తే సమస్యలు త్వరగా తగ్గుతాయి. బాధ్యతలు పంచుకోవడం, గౌరవంతో మాట్లాడుకోవడం, ప్రేమకు సమయం ఇవ్వడం చాలా అవసరం. చిన్న చిన్న పనులకు కృతజ్ఞతలు చెప్పడం కూడా సంబంధాన్ని బలపరుస్తుంది. ఈ సులభమైన మార్గాలు అనుసరిస్తే బిడ్డ పుట్టిన తర్వాత కూడా మీ ప్రేమ పెరిగి.. మీ కుటుంబం మరింత సంతోషంగా ఉంటుంది.

# జీలకర్ర చేసే మ్యాజిక్కే వేరు!



మనం ఏ కర్రీ వండుకున్నా సరే అందులో జీలకర్ర అనేది చాలా కామన్ గా ఉంటుంది. జీలకర్ర లేని వంటిల్లే ఉండదు. ఈ పోపు దినుసులు లేకుండా కర్రీ చేస్తే అది రుచిగా కూడా ఉండదు. అలాంటి అద్భుతమైన రుచినిచ్చే ఈ జీలకర్రతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మనం ప్రతి రోజూ వంటల్లో వాడే జీలకర్రలో బోలెడు ఔషధ గుణాలు ఉన్నాయంట. ప్రతి రోజూ దీనిని మనం మన డైట్ లో చేర్చుకోవడం వలన అనేక రకాల వ్యాధుల నుంచి బయటపడతాం అనడంలో సందేహం లేదు అంటున్నారు వైద్య నిపుణులు ఎందుకంటే జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్ఫ్లమెంటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయంట. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా శరీరానికి తక్షణ శక్తిని అందించి ఎప్పుడూ యాక్టివ్ గా ఉండేలా చేస్తుందంట. అంతే కాకుండా మనం ప్రతి రోజూ వంటల్లో జీలకర్ర ఉపయోగించడం వలన ఇందులో ఉండే థైమల్ జీర్ణ సమస్యలను దూరం చేయడమే కాకుండా తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుందంట. అలాగే జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేసి, కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు వైద్య నిపుణులు. అందుకే తప్పనిసరిగా జీలకర్రను వంటల్లో ఉపయోగించాలంట. ఇక మధుమేహ రోగులకు జీలకర్ర ఓ వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. దీనిని వంటల్లోఉపయోగించడం లేదా, జీలకర్ర నీరు తాగడం వలన ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుందంట. అందుకే డయాబెటీస్ వ్యాధితో బాధపడుతున్న వారు తప్పకుండా తమ డైట్ లో జీలకర్ర చేర్చుకోవాలని చెబుతున్నారు. చూడటానికి చాలా చిన్నగా ఉండే ఈ జీలకర్రలో విటమిన్ బీ6, రిబోఫ్లావిన్, నియాసిన్, వంటి ఖనిజాలు, మంచి పోషకాలు పుష్కలంగా ఉంటాయంట. అందువలన దీనిని తీసుకోవడం వల ఇది జ్ఞాపకశక్తి పెంచడమే కాకుండా, మెదడు చురుకుగా పని చేసేలా చేస్తుందంట. చాలా యాక్టివ్ గా ఉండేలా చేస్తుందంట. అధిక బరువుతో బాధపడే వారికి, చర్మ సమస్యలతో బాధపడే వారికి కూడా జీలకర్ర మంచి మెడిసన్ అని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. దీనిని గోరు వెచ్చటి నీటిలో తేనె కలుపుకొని తాగడం వలన బరువుతగ్గుతారంట. ఈ జీలకర్ర పొడి ముఖానికి రాసుకోవడం వలన ముఖం నిగారింపుగా తయారవుతుందంట.

# అకారణంగా కళ్ళ నుంచి పదే పదే నీరు వస్తుందా..



కళ్ళు నీళ్ళు కారడం చాలా మందికి తరచుగా జరుగుతుంది. మాట్లాడుతున్నప్పుడు లేదా కూర్చున్నప్పుడు, అకస్మాత్తుగా కళ్ళ నుంచి ఎటువంటి కారణం లేకుండానే నీళ్ళు కారడం ప్రారంభిస్తాయి. ఇలా కళ్ళ నుంచి నీరు వస్తుంటే మిమ్మల్ని చూసేవారికి మీరు ఏడుస్తున్నారనిపిస్తుంది. అయితే ఎటువంటి కారణం లేకుండా కళ్ళు ఎందుకు నీళ్ళు కారుతున్నాయని ఎప్పుడైనా ఆలోచించారా? కళ్ళు తరచుగా నీరు కారడం అనేక వ్యాధుల లక్షణం. కొన్నిసార్లు ఈ వ్యాధి తీవ్రంగా ఉండవచ్చు. ఎవరైనా కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌తో ఎక్కువ సమయం గడుపుతుంటే అప్పుడు కళ్ళు పొడిబారే సమస్య ఏర్పడవచ్చు. దీంతో కళ్ళు పొడిబారి తరచుగా కంటి నుంచి నీరు కారుతుంది. ఈ సమస్య కాకుండా కళ్ళ నుంచి నీరు కారుతుంటే మాత్రం వెంటనే జాగ్రత్త పడాలి.. కళ్ళ నుంచి తరచుగా నీరు కారడం ఏ వ్యాధి లక్షణం? అనేది సీనియర్ కంటి సర్జన్ చెప్పారు. తరచుగా ఎవరి కళ్ళ నుంచి అయినా ఎటువంటి కారణం లేకుండానే నీళ్ళు కారుతుంటే అది తీవ్రమైన కంటి వ్యాధి లక్షణం కావచ్చు. అదే సమయంలో కళ్ళు పొడిబారడం లేదా దుమ్ము, వెంట్రుకలు ప్రవేశించడం వల్ల కూడా ఇలా జరగవచ్చు. కొన్నిసార్లు దుమ్ము కణాలు కళ్ళలో దురద లేదా అసౌకర్యాన్ని కలిగించని ప్రదేశంలో చేరుకుంటాయి. అప్పుడు వాటిని తొలగించడానికి కంటి వ్యవస్థ నీటి సహాయం తీసుకుంటుంది. అంతేకాదు కళ్ళ నుంచి నీరు పదే పదే బయటకు వస్తున్నాయంటే.. అనేక వ్యాధుల కారణం కూడా కావొచ్చు. వీవీG హాస్పిటల్ సీనియర్ కంటి సర్జన్ డాక్టర్ నరేంద్ర కుమార్ ఈ విషయంపై మాట్లాడుతూ ఎటువంటి కారణం లేకుండా కళ్ళ నుంచి నీరు కారడం కన్నీటి గ్రంథి సమస్యల లక్షణం అని చెప్పారు. కన్నీటి వాహికలో ఏదైనా అడ్డంకి ఉంటే,.. కళ్ళ నుంచి పదే పదే నీరు కారుతుంది. దీనితో పాటు కనురెప్పలలో ఏదైనా సమస్య ఉన్నా కళ్ళ నుంచి నీరు కారుతుంది. కనురెప్పలు బయటికి లేదా లోపలికి తిరగడం వల్ల కూడా ఇది జరుగుతుంది. దీనితో పాటు బెల్ పాల్సీ కారణంగా కూడా జరుగుతుంది. బెల్ పాల్సీ ఒక నాడీ సంబంధిత రుగ్మత. దీనిలో ముఖ కండరాలు ప్రభావితమవుతాయి. దీని కారణంగా కళ్ళు మూసుకోవడం లేదా కనురెప్పలు సరిగ్గా మూయకపోవడం వంటి సమస్యలు కలగవచ్చు. ఈ కారణంగా కళ్ళ నుంచి పదే పదే నీరు కారతాయి. కళ్ళ నుంచి తరచుగా నీరు కారుతుంటే.. వెంటనే వైద్యుడిని సంప్రదించి చెక్ చేయించుకోవాలని డాక్టర్ నరేంద్ర కుమార్ అంటున్నారు. నిర్లక్ష్యం చేయడం. ఇంటి చిట్కాలను పాటించడం కళ్ళకు హానికరం కావచ్చు. డాక్టర్ మిమ్మల్ని పరీక్షించి, తరచుగా కళ్ళు నీరు కారడానికి నిజమైన కారణాన్ని కనుగొని ఆపై మీకు చికిత్స చేస్తారు. నిర్లక్ష్యం సమస్యను తీవ్రతరం చేస్తుంది. దృష్టికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. కనుక అకారణంగా పదే పదే కంటి నుంచి నీరు వస్తుంటే నిర్లక్ష్యం వద్దని హెచ్చరిస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# డబ్ల్యూటీసీ ఫైనల్స్.. బీసీసీఐ ఆశలకు ఐసీసీ బ్రేక్..!




సుదీర్ఘ ఫార్మాట్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఎంతో ప్రతిష్ఠాత్మకం. అందుకే, విశేష ప్రేక్షకాదరణ ఉండే ఈ ఉత్కంఠ పోరు కు ఆతిథ్యమిచ్చేందుకు బీసీసీఐ కూడా ఆసక్తి చూపిస్తోంది. కానీ, భారత్ ఆశలకు ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగానే వచ్చే మూడు సీజన్లలోనూ డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

2021 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌స్‌ను నిర్వహిస్తున్నారు. 202325 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరుగుతోంది. తాజా సీజన్‌తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్ల ఫైనల్ మ్యాచ్‌లను (సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్) ఇంగ్లాండ్‌లోనే నిర్వహించారు.

అయితే, భారత్‌లోనూ ఈ ఫార్మాట్‌కు ఆదరణ పెరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే అవకాశం కల్పించాలని బీసీసీఐ తమ ఆసక్తిని వ్యక్తంచేసింది. అయితే, ఐసీసీ మాత్రం ఇందుకు సుముఖత చూపలేదని సమాచారం.

**కథ మార్చేలా.. గద పట్టేలా**

2027, 2029, 2031లో జరిగే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లాండ్‌కే ఆతిథ్య హక్కులు ఇవ్వాలని ఐసీసీ నిర్ణయించిందట. ఇప్పటికే దీనిపై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. జులైలో సింగపూర్ వేదికగా జరిగే ఐసీసీ వార్షిక సదస్సులో దీన్ని అధికారికంగా ఆమోదించి ప్రకటన విడుదల చేయనున్నారని క్రీడా వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ నాలుగో రోజుకు చేరుకుంది. ఈ పోరులో దక్షిణాఫ్రికా విజయానికి మరింత చేరువైంది. ఇక, 2025 27 సైకిల్ కూడా ఇంగ్లాండ్‌లోనే ప్రారంభం కానుంది. జూన్ 20 నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటివరకు టీమ్‌ఇండియా రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరినా విజయాన్ని అందుకోలేకపోయింది.




## టీమిండియాతో టీ20 సిరీస్.. ఇంగ్లండ్ జట్టు ప్రకటన! స్టార్ ప్లేయర్ రీ ఎంట్రీ

భారత మహిళలతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ECB) 14 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు నాట్ స్కివర్ బ్రంట్ సారథ్యం వహించనుంది. ఇక క్రికెట్ నుంచి తత్కాలిక విరామం తీసుకున్న స్టార్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ తిరిగి జట్టులోకి పునరాగమనం చేసింది.

గత నెలలో స్వదేశంలో వెస్టిండీస్‌తో మహిళలతో జరిగిన వైట్‌బాల్ సిరీస్‌లకు ఎక్లెస్టోన్ దూరంగా ఉంది. మానసిక ఒత్తిడి కారణంగా కొన్ని రోజుల పాటు ఆటకు దూరంగా ఉండాలని సోఫీ నిర్ణయించుకుంది. కానీ ఇప్పుడు టీమిండియా సిరీస్ నేపథ్యంలో స్టార్ స్పిన్నర్ తన మనసును మార్చుకుంది.

ఎక్లెస్టోన్ రాకతో మరో స్పిన్నర్ సారా గ్లెన్ జట్టులో చోటు కోల్పోయింది. అదేవిధంగా గత నెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20లో గాయపడిన మాజీ కెప్టెన్ హీథర్ నైట్ ఇంకా కోలుకోలేదు. దీంతో ఈ సిరీస్‌కు ఆమె దూరంగా ఉండనుంది.

ఈ టీ20 సిరీస్ జూన్ 28 నుంచి ప్రారంభం కానుంది. కాగా టీ20 సిరీస్ తర్వాత భారత్‌ఇంగ్లండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. మరోవైపు భారత పురుషుల జట్టు కూడా ఇంగ్లండ్ పర్యటనలో ఉంది. టీమిండియా ఆతిథ్య జట్టుతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది.

**భారత్‌తో టీ20లకు ఇంగ్లండ్ జట్టు**

నాట్ స్కైవర్‌బ్రంట్ (కెప్టెన్), ఎమ్ ఆర్లాట్, టామీ బ్యూమాంట్, లారెన్ బెల్, ఆలిస్ కాప్సే, చార్లీ డీన్, సోఫియా డంక్లీ, సోఫీ ఎక్లెస్టోన్, లారెన్ ఫైలర్, అమీ జోన్స్, పైజ్ స్కోల్ఫీల్డ్, లిన్సే స్మిత్, డాని వ్యాట్‌హాడ్జ్, ఇస్సీ వాంగ్

**ఇంగ్లండ్‌తో టీ20లకు భారత జట్టు:**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్టికా భాటియా , హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, సరణ్య గఢావ్, క్రాంతి గఢ్వ్ రెడ్డి

**భారత వన్డే జట్టు:**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ , యాస్తికా భాటియా, తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చారణి, అమంజోత్ కౌర్, అరుంధతి గద్యారెడ్, శ్రీ చరణి, అమంజోత్ కౌర్, అరుంధతి గద్యారే.

## చరిత్ర సృష్టించిన టెంబా బావుమా..



27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకునేందుకు సౌతాఫ్రికా కేవలం 69 పరుగుల దూరంలో నిలిచింది. ఐకానిక్ లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ప్రోటీస్ విజయానికి చేరువైంది.

282 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా.. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. ఆరంభంలో రెండు వికెట్లు కోల్పోయినప్పటికి సౌతాఫ్రికా తిరిగి పుంజుకుంది. ఐడెన్ మార్‌క్రమ్(102 బ్యాటింగ్), బావుమా(65 బ్యాటింగ్) అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు.

వీరిద్దరూ మూడో వికెట్‌కు 143 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. బావుమా ఓ వైపు గాయంతో బాధపడుతూనే తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో బావుమా కీలక నాక్ ఆడాడు. ఈ క్రమంలో టెంబా బావుమా ఓ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు.

**తొలి కెప్టెన్‌గా..**

డబ్ల్యూటీసీ ఫైనల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ చేసిన కెప్టెన్‌గా బావుమా నిలిచాడు. టెంబా బావుమా 3వ రోజు ముగిసే సమయానికి 121 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు కివీస్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ పేరిట ఉండేది. విలియమ్సన్ డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత్‌పై 52 పరుగులు చేశాడు. తాజా ఇన్నింగ్స్‌తో విలియమ్సన్ రికార్డును బావుమా బ్రేక్ చేశాడు.

## మహిళా సాఫ్ట్ బాల్ జట్టులో తెలంగాణ అమ్మాయి

తెలంగాణ నుంచి ఆసియా కప్ భారత మహిళా సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికైన ప్రవల్లికకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. భారత జట్టు వచ్చే నెల 14 నుంచి 20 వరకు చైనాలోని జియాన్‌లో జరిగే ఆసియా కప్ ఉమెన్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కోసం హైదరాబాద్ కి చెందిన చెపుర్వ ప్రవల్లిక భారత జట్టుకు ఎంపిక అయింది. ఈ నేపథ్యంలోనే శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం చెపుర్వ ప్రవల్లికను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ నుంచి భారత మహిళా జట్టు క్రీడాకారిణిగా ప్రవల్లిక ఎంపికవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చెపుర్వ ప్రవల్లికకు ప్రత్యేక కోచింగ్ క్యాంప్ జూన్ 20 నుంచి జూన్ 25 వరకు శ్రీనగర్‌లో జరుగుతుంది. చైనా లోని జియాన్‌లో జరగనున్న ఆసియా కప్ సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రవల్లిక బాగా రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.




# కమల్‌హాసన్ సరసన నటించాలన్న మృణాల్ ఠాకూర్ ఆశ



ఒకటి రెండు చిత్రాలు ఆశించిన విజయాలను అందుకోలేకుంటే స్టార్ హీరోహీరోయిన్లకు జరిగే నష్టమేమీ ఉండదు. అయితే అభిమానులు ఆ సమయంలో కాస్త నిరాశపడతారు. హీరోహీరోయిన్లు మాత్రం వాటిని అధిగమించి పోతుంటారు. కమల్ హాసన్ వంటి వారైతే ఇలాంటివి ఇంతకుముందు చాలా చూసి ఉంటారు. ఆయన సమీపకాలంలో నటించిన విక్రమ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. అయితే ఆ తరువాత ఆయన నటించిన ఇండియన్–2, థగ్‌లైఫ్ చిత్రాలు ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి.

కాగా ప్రస్తుతం ట్విన్స్ స్టంట్‌మాస్టర్స్ అన్బరివ్‌లను దర్శకులుగా పరిచయంచేస్తూ కమల్ తన రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మించనున్న చిత్రంలో కథానాయకుడిగా నటించడానికి సిద్ధం అవుతున్నారు. ఈచిత్రం ద్వారా ఆయన ఏఐ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయనున్నారు. ఇందులో కమల్ సరసన నటించనున్న హీరోయిన్ ఎవరనే చర్చ జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కమలహాసన్ దృష్టిలో మృణాల్ ఠాకూర్ ) పడే ప్రయత్నం చేశారు. హిందీ, మరాఠి, తెలుగు భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇంతకుముందు తమిళంలో శివకార్తికేయన్‌కు జంటగా నటించే అవకాశాన్ని చేజార్చుకున్న విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం ఈమె మార్కెట్ డల్ అయ్యింది. మళ్లీ కోలీవుడ్‌లో మిస్ అయిన అవకాశాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా తమకు నచ్చిన కథానాయకులతో జతకట్టాలని ఆశిస్తుంటారు. అలా మృణాల్‌ఠాకూర్ కమలహాసన్ సరసన నటించాలన్న కోరికను వ్యక్తం చేశారు. ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొంటూ కమల్‌తో కలిసి నటించాలని ఎంతగానో ఆశపడుతున్నానని పేర్కొన్నారు. కమల్‌తో కలిసి స్టెప్స్ వేయాలని ఆశపడుతున్నట్లు మృణాల్ చెప్పుకొచ్చింది. ఈ వార్త నటుడు కమల్ దృష్టికి వెళితే ఆమె కలను నెరవేరుస్తారా చూడాలి.



# కన్నప్ప ట్రైలర్ వచ్చేసింది

వినపడనివాడికి విన్నపాలెందుకు? వీళ్లకి దండాలెందుకు? అంటూ ప్రశ్నించాడు తిన్నడు. దేవుడే లేడని వాదించే అతను గొప్ప శివభక్తుడు ఎలా అయ్యాడో తెలియాలంటే 'కన్నప్ప' చూడాల్సిందే. మంచు విష్ణు ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రమిది. ప్రభాస్, మోహన్‌బాబు, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, కాజల్, శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. మంచు మోహన్‌బాబు నిర్మాత. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శనివారం ట్రైలర్‌ని విడుదల చేశారు. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో తిన్నడుగా మంచు విష్ణు, రుద్ర పాత్రలో ప్రభాస్, శివుడిగా అక్షయ్‌కుమార్ నటించారు. 'ఆ పెద్దోళ్లందరికంటే నేనే పెద్దోడిని....' అంటూ ప్రభాస్, 'నన్ను మించిన శివభక్తుడా?' అంటూ మోహన్‌బాబు, శక్తిమంతమైన తిన్నడు పాత్రలో మంచు విష్ణు చేసిన సందడి ట్రైలర్‌కి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శనివారం కేరళలోని కొచ్చిలో 'కన్నప్ప' వేడుకని నిర్వహించారు.

# ప్రభాస్ 'రాజాసాబ్' టీజర్ లీక్..



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' . జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది.

లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది.

'కూలీ'.. ఆ విజువల్ చూసి నేనేనా అనిపించింది: నాగార్జున

ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటుచేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు సమాచారం. ఈ ఈవెంట్‌లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in